# ఆర్ఓకేకు బోధి మొక్క బహుమతి

మార్చ్ 19, 2014

జనవరి 2014 లో రిపబ్లిక్ ఆఫ్ కొరియా రాష్ట్రపతి పార్క్ గెఉన్-హ్యే భారత్ పర్యటించి నప్పుడు, ప్రధాన మంత్రి డా. సింగ్ ఆర్ఓకే ప్రజల కొరకు ఒక బోధి వృక్ష మొక్కను బహుమతిగా ఇద్దామని వుందని చెప్పారు. రాష్ట్రపతి పార్క్ ప్రధాని మాటలను మెచ్చుకొని అంగీకరించారు.

విదేశీ శాఖ మరియు కొరియా ఫారెస్ట్ సర్విస్ ప్రతినిధులు తీసుకు వెళ్ళిన ఈ పవిత్రమైన బోధి వృక్ష మొక్క 7 మార్చ్ 2014నా ఆర్ఓకే కు చేరింది.

కొరియా జాతీయ వనములో ఈ రోజు "బోధి వృక్ష మొక్కను ఆర్ఓకేకు అందజేసే వేడుక" జరిగింది. కొరియా కు భారత రాయబారి శ్రీ విష్ణు ప్రకాష్, కొరియా ఫారెస్ట్ సర్విస్ మంత్రి షిన్ వొన్-సోప్ మరియు ఆర్ఓకే విదేశీ మంత్రి యూన్ బ్యుంగ్ సే హాజరయిన ఈ కార్యక్రమములో విదేశీ శాఖ కార్యదర్శి (తూర్పు) శ్రీ అనిల్ వాధ్వా తన అభినందన సందేశాన్ని ఇచ్చారు.

భారత్-కొరియా మైత్రికి మరియు ఇరు ప్రజల మధ్య బంధాల కు ఈ బహుమతి ఒక శక్తి వంతమైన గుర్తుగా నిలబడుతుంది

న్యూ ఢిల్లీ
మార్చ్ 19, 2014